# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త






## జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపువచ్చేలా సేవలు

**-బర్డ్ నూతన డైరెక్టర్ డాక్టర్ జగదీశ్**



తిరుపతి,మే 28ప్రభాతవార్త: ఎన్టీఆర్ ఆశయసాధనలో తిరుపతిలో బర్డ్ ఆస్పత్రి ఏర్పాటుచేయడం జరిగిందని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆస్పత్రికి ప్రత్యేక గుర్తింపువచ్చేలా సేవలను విస్తరిస్తామని నూతన సంచాల కుడు డాక్టర్ గూడూరు జగదీశ్ తెలిపారు. బుధవారం ఉదయం బర్డ్ ఆస్పత్రి డైరెక్టర్గా మలిదఫ బాధ్యతలు చేపట్టారు. పలువురు అభిమానులు,ఆస్పత్రి అధికారులు, వైద్యులు అభినందనలు తెలిపారు

## చిరుత కదలికలపై...స్టాటిక్ కెమెరాలు ఏర్పాటు



తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి: కాలినడకన,ఘాట్‌రోడ్డులో కొండకు వస్తున్న భక్తులకు చిరుతల బారినుండి రక్షణకు టిటిడి, అటవీశాఖ సంయుక్తంగా చర్యలు తీసుకునే దిశగా అడుగు లేస్తోంది. బుధవారం సాయంత్రం టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, విజిలెన్స్ వింగ్ విఎస్ఓ ఎన్వీవి రామ్‌కుమార్, టిటిడి అటవీరేంజ్ అధికారి దొరస్వామి, డిప్యూటీ ఫారెస్టురేంజర్ మధుసూదన్, ప్రభుత్వ అటవీశాఖ అధికారులతో కలసి అలిపిరి కాలిబాట మార్గాన్ని పరిశీలించారు. నడకదారిలో ఏర్పాటుచేసిన స్టాటిక్ కెమెరాలు, మోషన్‌సెన్సార్ కెమెరాల తీరును ఆయన పరిశీలించారు.

# రైతులకు విరివిగా రుణాలు

- నిర్ధేశించిన లక్ష్యాల మేరకు సకాలంలో సంక్షేమ పథకాలు గ్రౌండింగ్
- 2025-26 వార్షిక రుణ ప్రణాళిక ప్రాధాన్యత మొత్తం రూ.17,809.37 కోట్లు
- వ్యవసాయం, దాని అనుబంధాలకు రూ.12,195.27 కోట్లు
- జిల్లా సమీక్షా సమావేశం, డిఎల్ఆర్ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, మే 28 ప్రభాతవార్త: వ్యవసాయంకు సంబంధించి రైతులకు వివిధ రకాల రుణాలను విరివిగా మంజూరు చేసి బ్యాంకులు జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ బ్యాంకర్లను కోరారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో బుధవారం లీడ్ బ్యాంకు అధ్వర్యంలో జరిగిన జిల్లా సమీక్షా సమావేశం, డిఎల్ఆర్ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే సంక్షేమ పథకాలకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసి ఇతరత్రా బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి జిల్లా సమగ్ర అభివృద్ధికి బ్యాంకులు సహకరించాలన్నారు.



జిల్లా వార్షిక రుణ ప్రణాళిక బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, తదితరులు

అలాగే ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగంలో రైతులకు పంట పెట్టుబడిగా అవసరమైన పంటలకు రుణాలు, పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమలకు షార్ట్ టర్మ్ క్రాప్ ప్రొడక్షన్ రుణాల మంజూరులో ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి బ్యాంకులు ముందుకు రావాలని, పంట పెట్టుబడి సాయం కోసం రైతులు ఇబ్బంది పడకుండా అవసరమైన రైతులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ, పారిశ్రామిక, ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాల ద్వారా మేలు జరిగేలా లబ్దిదారులకు రుణాలను మంజూరు చేయాలన్నారు. అలాగే స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి జిల్లాలో ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యాలను విరివిగా గ్రౌండింగ్ చేయాలన్నారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లా క్రెడిట్ ప్లాన్ ప్రాధాన్యత రంగంలో మొత్తం క్రెడిట్ వ్యయం 17,809.37 కోట్లు రూపాయలన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం వివిధ ఆర్థిక కార్యకలాపాలు చేపట్టడానికి 8,15,145 ఖాతాలకు రుణాలు ఇవ్వడం ప్రణాళిక లక్ష్యమన్నారు. అలాగే దీనికి అదనంగా ప్రాధాన్యత లేని రంగానికి రూ.2,787.17 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలా పాలకు 12,195.27 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింద న్నారు. ఇది ప్రాధాన్యత రంగం కింద వ్యయంలో 68.4 శాతంగా వుందన్నారు. ఈ రంగం కింద సుమారు 6.38 లక్షల మంది రైతులు, భూమి లేని కార్మికులకు సహాయం అందిం చడం జరుగుతుందన్నారు. అలాగే చిన్న, సూక్ష్మ పరిశ్రమల రంగానికి 2,216.07 కోట్ల రూపాయలు కేటాయిం చడం జరిగిందని ఇది ప్రాధాన్యత రంగ అవుట్‌లేలో 12.44 శాతమన్నారు. అలాగే ఇతరత్రా ప్రాధాన్యత రంగాలకు 220.81 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఇది ప్రాధాన్యతా రంగ వ్యయంలో 1.35 శాతమన్నారు. అలాగే ఇందులో వాణిజ్య బ్యాంకుల వాటా 11,843 కోట్ల రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, ఇది జిల్లా క్రెడిట్ ప్లాన్‌లో 66.50 శాతం వాటా అందిస్తుందన్నారు.

అలాగే 2024-25 ఎసిపిలో ఎపి గ్రామీణ బ్యాంకు, ఎస్‌జిబి వాటా 4,594.28 కోట్ల రూపాయలుగా నిర్ణయించబడిందని, ఇది జిల్లా ప్రణాళికలో 25.79 శాతంగా నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే డిసిసిబి వాటా 1,233.59 కోట్ల రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, ఇది జిల్లా ప్రణాళికలో 6.9 శాతంగా వుందన్నారు. అలాగే చిన్న ఫైనాన్స్ బ్యాంకుల వాటా 138.07 కోట్ల రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, ఇది జిల్లా ప్రణాళికలో 0.77 శాతంగా వుంటుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ 2025-26 వార్షిక రుణ ప్రణాళిక బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఆర్‌బిఐ ఎపిఆర్ఓ రోహిత్ అగర్వాల్, నాబార్డ్ డిడిఎం సునీల్, ఎల్డీఎం హరీష్, డిసిసి కన్వీనర్ ఇంద్రరా, జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూధన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## 'చిరుత'ను బంధించకుంటే ప్రమాదమే!

**-కాలినడకమార్గాలు, ఘాట్‌లో సంచారంపై భక్తుల్లో భయం**



తిరుమల,మే 28 ప్రభాతవార్త ప్రతినిధి: వేసవిలో శేషాచలంఅటవీప్రాంతం వీడి చిరుతలు దారితప్పి కాలినడకమార్గాల్లో, ఘాట్‌రోడ్లపై సంచారంతో ప్రమాదకరంగా మారాయి. చిరుతలు ఎప్పుడైనా దారితప్పి జనావాసాల్లోకి వచ్చి ఒకసారి మనిషి రక్తం రుచిచూస్తే మళ్ళీ దాడిచేయడానికి సిద్ధంగా ఉండి మనిషి రక్తంకోసం వేటాడుతుందనేది అనుభవం ఉన్న అటవీశాఖ అధికారుల సమాచారం. ఇప్పుడు ఘాట్‌రోడ్లపై చిరుతలు సంచారంతో మళ్ళీ ఎటువైపు నుండి ఎప్పుడు ఎలా దాడిచేస్తుందనే భయం భక్తులను వణికిస్తోంది. సోమవారం రాత్రి 8గంటల ప్రాంతంలో దిగువఘాట్‌లో వినాయకుడిగుడి వద్ద ఏకంగా రైలింగ్‌గోడపై చిరుతకూర్చుని ఉండటం, వాహనాల వెలుగులకు, శబ్దాలకు చిరుత భయపడి గోడపై పరుగులుతీయడం జరిగింది. ఘాట్‌లో ఒంటరి చిరుతనా.లేక రెండు చిరుతలు సంచారం ఉందాఅనేది భక్తులను భయపెడుతోంది. గతంలోనే చిరుతలు కాలినడక మార్గాల్లో చిన్నారిని బలిగొనడం, మరో చిన్నారిబాబుపై దాడిచేయడం వంటి విషాధఘటనలు జరిగాయి. చిరుతలు కాలినడక మార్గాల్లోకి రాకుండా,ఘాట్‌లో సంచారంపై 7వ మైలునుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు హైఅలెర్ట్‌జోన్‌గా ప్రకటించారు. 500 సిసి కెమెరాలతో బాటు డ్రోన్ కెమెరాలను వినియోగించి వాటి కదలికలను గమనిస్తున్నారు. ఇప్పుడు కొద్దిరోజులుగా ఒంటరి చిరుత కాలినడకమార్గంలో, ఘాట్‌లో సంచరిస్తుం డటంతో చిరుతను బందించడం తప్ప మరో మార్గం లేదనేది భక్తులు ఆందోళన చెందుతున్నారు. భక్తులు గుంపుగా వెళ్ళేలా, వీలైతే సాయంత్రం 6గంటల తరువాత ఘాట్‌లో ద్విచక్రవాహనదారులను నిలువరించాలని టిటిడి అధికారలు భావిస్తున్నారు. చిరుతపులులు, వన్యమృగాలు సంచారం తగ్గి, పరిస్థితులు చక్కబడే వరకు ఈ నిర్ణయాలు తీసుకోవాలనే చర్చ మొదలైంది.

## సదవాలమ్మ గంగజాతరకు కలశం ఊరేగింపు





సత్యవేడులో అంబళ్లు పోస్తున్న దృశ్యం

నత్యవేడు, మే 28 ప్రభాతవార్త: నత్యవేడు పట్టణంలో గంగజాతరకు బుధవారం చాటింపు వేశారు. దీంతో పట్టణానికి జాతర కళ వచ్చింది. చాటింపు నేపథ్యంలో పట్టణంలోని గంగ మిట్ట వద్ద గంగమ్మ కొలువుతీరే శక్తి ఆలయం వద్ద చలువ పందిళ్లు వేసి అమ్మవారి కలశాన్ని ప్రతిష్టించారు. దీంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఇళ్ళ నుంచి అంబళ్లు పాత్రలతో వచ్చి అమ్మవారికి అంబళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 8 గంటలకు మంగళ వాయిద్యాల నడుమ మహిళలు పెద్ద ఎత్తున శుభ కలశాలను పట్టణంలోనే నేతాజీ రోడ్డు, పల్లపు వీధి, జయరాం భక్తుడు వీధి, దేవాంగపురం, గాంధీ రోడ్డు మీదుగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జాతర నిర్వాహకులు అడ్వకేట్ గోపినాథ్, సోము శెట్టి, ప్రసాద్, రాజేష్, మురళి, సదమయ్య, విజయానందం, కోదండం తదితరుల సమక్షంలో బుధవారం అర్థరాత్రి సమయంలో పట్టణంలోని పొలిమేరలో సాంప్రదాయ బుద్ధంగా చాటింపు వేయనున్నారు. కాగా జూన్ 5 తేదీ రెండో చాటింపు 10,11 తేదీల్లో పట్టణంలో వైభవంగా గంగజాతర జరగనుంది.

# గణనీయం పెరుగుతున్న...హుండీల ఆదాయం

శ్రీకాళహస్తి,మే 28 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలు కట్టుదిట్టంగా అమలు చేస్తుండటంతో శివయ్య ఆదాయాలు గణనీయంగా పెరుగుతున్నాయని గత రెండు సార్లుగా హుండీల ఆదాయాలు సుమారు రెండుకోట్ల వరకు వస్తుందని ఆలయ కారయ నిర్వహణాధికారి టి.బాపిరెడ్డి బుధవారం వివరించారు. 29రోజుల పాటు భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను లెక్కించామ న్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా లెక్కింపును పూర్వపు పరిపాలనా భవనాలు మందుకొట్టు మండపంలో ఏర్పాటు చేసామన్నారు. ఇక్కడ గట్టి సెక్యూరిటి ఏర్పాటు చేసినట్లు వివరించారు. దర్శనాలను కట్టుదిట్టం చేయటంతో టిక్కెట్లు కొనుగోలు చేయించటంతో రద్దీ రోజుల్లో ఏడు నుంచి పదివేల మంది టిక్కెట్లు కొనుగోలు చేసి దర్శనాలకు వెళుతున్నారన్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావటంతో రద్దీ అధికంగా ఉందన్నారు.



శివయ్య హుండీలను లెక్కిస్తున్న దృశ్యం

**హుండీల ఆదాయం రూ.1.72కోట్లు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలోని స్వామి అమ్మవార్లతో పాటు పరివార దేవతల ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన హుండీల్లో భక్తులు 29 రోజుల పాటు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.1కోటి, 72లక్షల 70వేల 504లు నగదు వచ్చిందన్నారు. అలాగేనాగపడగల రూపంలో వెండి 607 కిలోల 100 గ్రాములు వచ్చిందన్నారు. బంగారు ఆభరణాలు మొక్కులు తీర్చుకొనుటకు మహిళా భక్తులు 0.73 గ్రాముల 200 మిల్లీలు వచ్చిందని వివరించారు. ఇవి కాకుండా ఈ సారి విదేశీ మారక ద్రవ్యం 92నోట్లు వచ్చాయన్నారు. దీనిని బట్టి చూస్తే విదేశీ భక్తులు అధిక సంఖ్యలో హాజరైనట్లు తెలుస్తుందన్నారు. అమెరికా డాలర్లు 21 నెంబర్లు,మలేషియా కరెన్సి 24 కువైట్ రియాల్స్ 12, సింగపూర్ కరెన్సి 12నోట్లు ఇతర దేశాలకు సంబంధించిన కరెన్సి 23నోట్లు వచ్చినట్లు వివరించారు. హుండీల లెక్కింపును డెప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి సారధ్యంలో సిబ్బంది లెక్కించారు.

# నగరపాలక సంస్థ పనితీరు భేష్

- యంత్రాలతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు చేపట్టండి
- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సంపత్ కుమార్

తిరుపతి కార్పొరేషన్, మే 28, ప్రభాతవార్త తిరుపతి నగరపాలక సంస్థ పనితీరు భేష్‌గా ఉందని, యంత్రాలతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి సంస్థ కమిషనర్ అండ్ డైరెక్టర్ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన ఆర్.డి, విశ్వనాథ్‌తో కలసి వివిధ విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధి, విభాగాలు, విధులు, తదితర విషయాలను కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలో అన్ని విభాగాల పనితీరును అభినందించారు. మరింత మెరుగ్గా ఫలితాలు వచ్చేలా పనిచేయాలని అన్నారు. నగరంలో వందశాతం ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఇంటి వద్ద నుండి చెత్త వేరు చేసి ఇచ్చేలా అవగాహన కల్పించాలని అన్నారు. నగరంలో దోమలు పెరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. పన్నుల వసూళ్లలో మరింత వేగం పెంచాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో విద్యుత్ ఛార్జీలు తగ్గేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనాల మరమ్మతులు, డీజిల్ వినియోగం తగ్గేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నైట్ షెల్టర్ నిర్వహణ బాగా ఉండేలా చూడాలి. టౌన్ ప్లానింగ్ విభాగం పక్కా ప్రణాళికతో పనిచేయాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు అభివృద్ధి పనులపై దృష్టి సారించి వేగంగా పూర్తి చేయాలని అన్నారు. నగరపాలక సంస్థ కు ఆదాయం వచ్చే అన్ని మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, మేనేజర్ హాసీమ్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి. ఈ.లు, ఏసిపిలు, తదితరులు ఉన్నారు.



పట్టణాభివృద్ధి సంస్థ కమిషనర్ అండ్ డైరెక్టర్ సంపత్ కుమార్, కమిషనర్

## తెలుగు జాతి ఖ్యాతిని ఇనుమడింప చేసిన మహనీయుడు ఎన్టీఆర్

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి కలెక్టరేట్, మే 28 ప్రభాతవార్త : తెలుగు వారికి ఆదర్శప్రాయుడు, తెలుగు జాతి కీర్తిని నలుదిశలా చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు గల సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి ఏపీ మాజీ సీఎం ఎన్టీఆర్ జయంతి జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్లు దేవేందర్‌రెడ్డి, రోజ్‌మాండ్, ఆర్డీవో రామ్మోహన్, డీఈవో కోట వెంకట నరేంద్ర కుమార్,జిల్లా టూరిజం అధికారి జనార్ధన్‌రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారిణి సుశీలా దేవి, జిల్లా కో-ఆపరేటివ్ లక్ష్మి, జిల్లా అధికారులు, జిల్లా రచయితుల సంఘం నాయకులు కోటా పురుషోత్తం, ఉదయ్‌కుమార్ ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. ఉద్యోగం వదలి సినీ రంగంలోకి ప్రవేశించి 45 సంవత్సరాలు 300 సినిమాలకు పైగా చిత్రాల్లో వివిధ పాత్రల్లో నటించి ప్రజల గుండెల్లో నిలిచి 1982లో టీడీపీ పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ఉమ్మడి ఏపీకి సీఎం అయ్యారని దాదాపు 13 సంవత్సరాలు తన రాజకీయ ప్రస్థానంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల మనస్సులను దోచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మూడు పర్యాయాలు సీఎంగా పనిచేసిన ఆయన తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. పోటీల్లో గెలుపొందిన వారికి జ్ఞాపికలు, ప్రసంశా పత్రాలను అందజేశారు.

## ఎంపిహెచ్ఎ పోస్టింగ్స్‌లో గోల్‌మాల్

**- తవణంపల్లి, తుంబకుప్పం పిహెచ్‌సిలకు నాలుగేసి పోస్టులు**

చిత్తూరు, మే 28 ప్రభాతవార్త: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో బుధవారం జరిగిన మగ ఆరోగ్య కార్యకర్తల రీడిప్లాయిమెంట్ పోస్టింగ్స్‌లో పెద్దఎత్తున గోల్‌మాల్ జరిగినట్లు ఆరోపణలు మిన్నంటుతున్నాయి. ఇది వరకు పిహెచ్‌సిల్లో విధులు నిర్వహిస్తున్న మగ ఆరోగ్య కార్యకర్తలను ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో విధులు నిర్వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం వీరిని మళ్ళీ యధాస్థానంలో పోస్టింగ్ ఇవ్వడానికి డిఎంహెచ్ఓ కార్యాలయం పూనుకుంది. ఈ మేరకు జిల్లాలో డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా జ్వర కేసులు ఎక్కువగా నమోదైన పిహెచ్‌సిల్లో వీరికి పోస్టింగ్స్ ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఎంపిహెచ్ఎ ఖాళీల వివరాలను సైతం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రకటించింది. అయితే జిల్లా మలేరియా ఆఫీసర్, ఆ కార్యాలయపు సూపరిటెండెంట్, సీనియర్ అసిస్టెంట్లు కొద్దిమంది ఎంపిహెచ్ఓ పోస్టింగ్స్‌లో చేతివాటం చూపినట్లు ఆరోపణలు వస్తున్నాయి. తవణంపల్లి, తుంబకుప్పం పిహెచ్‌సిల పరిధిలో ఇద్దరిద్దరు ఎంపిహెచ్ఎలకు పోస్టింగ్స్ ఇవ్వాల్సివున్నప్పటికీ ఇక్కడ ఒకొక్క పిహెచ్‌సికి నలుగురు ఎంపిహెచ్ఎలకు పోస్టింగ్స్ ఇచ్చినట్లు సమాచారం. అలాగే మరికొన్ని పిహెచ్‌సిల్లో సైతం అదనంగా ఎంపిహెచ్ఎలకు పోస్టింగ్స్ ఇచ్చినట్లు తెలిసింది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బుధవారం 92 ఎంపిహెచ్ఎలకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఉత్తర్వులు ఇచ్చినట్లు ఒక ప్రకటనలో పేర్కొంది.

## వర్షపునీరు పోయేదారేది!

**-డ్రైనేజీ కాలువలు లేక అవస్థలు..జ్వరాల బారిన ప్రజలు**

తొట్టంబేడు, మే 28 ప్రభాతవార్త : మండలంలోని పలు గ్రామల్లో డ్రైనేజీ కాలువలు లేక మురుగునీరు, వర్షపునీరురోడ్లపైనే వదిలివేస్తున్నారు. ఈనేపథ్యం లో గత రెండు రోజుల క్రితం మండలంలో కురిసిన వర్షాలకు పెద్దకన్నలి గ్రామంలోని రోడ్లపైనే వర్షపు నీరు నిలచి ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. దీంతో కొందరు ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. గ్రామంలోనే సచివాలయం ఉన్నా ఏ ఒక్కరు కూడా పట్టించుకోకపోవడంతో ఇబ్బంది కరంగా మారింది. ఏళ్ళ తరబడి పెద్దకన్నలిలో అధికారులు, ప్రజాప్రతినిధులు మారుతున్నా గ్రామాల్లో మాత్రం ఏమార్పు రావడం లేదు. దీంతో వర్షపునీరు కూడా బయటకు వెళ్ళలేని పరిస్థితుల్లో ఏఒక్కరు కూడా పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు కొందరు జ్వరాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇకనైనా అధికారుల స్పందించి పెద్దకన్నలి వీధుల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై సమాచారం అందుకున్న మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళమునిరాజనాయుడు వెంటనే చర్యలుతీసుకుని రోడ్లపై ఉన్న నీటిని తొలగించే ఏర్పాట్లు చేస్తామని ప్రభాతవార్తకు తెలిపారు.

## మహిళల కోసం ప్రత్యేక యూనివర్సిటీ ఎన్టీఆర్ కృషి

**-పద్మావతి విసీ ఆచార్య ఉమ**



తిరుపతి(రవాణ),మే 28ప్రభాతవార్త : 43 సంవత్సరాల ముందు తిరుపతిలో మహిళల కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, వారి ఉన్నతికి పునాది వేసిన మహనీయుడు ఎన్టీరామారావు అని పద్మావతి వర్సిటీ వీసి ఆచార్య వి.ఉమ కొనియాడారు. ఎన్టీరామారావు ఈ రాష్ట్రంకోసం చేసిన ఎన్నో విధాల సేవలను ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. చాలామంది విద్యార్థినులు ఇక్కడ ఉత్తీర్ణతను సాధించి దేశవిదేశాలలో ఎన్నో ఉన్నత పదవుల్లో రాణిస్తున్నారని గర్వంగా తెలిపారు.ఈ ఘనత ఎన్టీరామారావు దేనన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్యఎన్.రజినీ,డిప్యూటీరిజిస్ట్రార్, ఇంజనీర్ శ్రీనివాస్, వివిధ విభాగాల డీన్లు ,విభాగాదిపతులు, పిఆర్ఓ రజినీ పాల్గొన్నారు

## భారతదేశం గర్వించదగ్గ నాయకుడు ఎన్టీఆర్



తిరుపతి విద్య, మే 28 ప్రభాతవార్త : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతిని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్,ఇతర ప్రముఖులు, ఎన్.టి. రామారావు చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు అర్పించారు. ఈ సమావేశంలో యస్వీయూ ఉపకులపతి ఆచార్య సిహెచ్.అప్పారావు మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం సినిమా నటుడు, రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, సామాన్యులకు గొంతుక అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలక మండలి సభ్యుడు ఆచార్య పి.బాలసిద్ధముని,ఆచార్య జి.ఆదినారాయణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### సాగర తీరంలో శోక సంద్రం...

## శ్రీనివాస సత్రంలో విషాదం



పల్లవి ఫైల్ ఫోటో

కోట,మే 28 ప్రభాతవార్త : కంటికి కునుకు లేదు.. కన్నీరు ఆగలేదు.. అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమార్తె సముద్రంలో అలల తాకాడికి మృతి చెందాడంతో ఆ కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కోట మండలం కొత్తపట్నం గ్రామ పంచాయతీలోని శ్రీనివాస సత్రం కు చెందిన లక్ష్మియ్య సౌమ్మల కమార్తె పల్లవి తిరుపతిలో ఏడువ తరగతి చదువుతోంది. ఈ నేపథ్యంలో వేసవి సెలవులకు ఇంటికి వచ్చి ఉండటంతో తల్లిదండ్రులతో కలిసి పల్లవి బుధవారం శ్రీనివాసస్రతం వద్ద ఉన్న సమద్ర సాన్నానికి వేళ్లారు. అక్కడ అలల తాకాడికి మునిగి పల్లవి మునిగి పోయింది. ఈ క్రమంలో కొన ఊపరితో ఉన్న పల్లవిని చిల్లకూరు మండలంలోని చింతవరం ఆసుప్రతికి తీసేళ్లారు. అక్కడ నుంచి గూడూరు ఆసుపత్రికి తీసేకేళ్లే క్రమంలో మృతి చెందింది.ఆ చిన్నారి మృతి చెందడంతో ఆ తల్లిదండ్రులు గుండెలు బద్దలయ్యాయి. కానీ ఈవిషయమై ఎస్.ఐ పవన్ కుమార్ మాట్లాడుతూ తమకు ఎవరు పిర్యాదు చేయలేదన్నారు. గూడూరు ఆసుపత్రి నుంచి కూడా ఎవరూ చెప్పలేదన్నారు.

## తెలుగుజాతి ఆరాధ్యదైవం ఎన్టీఆర్



**రామకుప్పం, మే 28 ప్రభాతవార్త :** తెలుగుజాతి ఆరాధ్య దైవం దివంగత సిఎం ఎన్టీఆర్ అని మాజీ ఎంపిపి ఆంజనేయరెడ్డి, మాజీ సర్పంచ్ సీతాపతి పేర్కొన్నారు. బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు, పళ్లు, బ్రెడ్ పంచారు. కార్యక్రమలో నేతలు రామకృష్ణప్ప, పద్మనాభరెడ్డి, సలాంసాబ్, రామలింగారెడ్డి, అక్బర్‌సాబ్, హనీఫ్, విజయకుమార్‌రెడ్డి, అల్లి శ్రీను, టివి రవి, నాగరాజు, అవినాష్‌రెడ్డి, సుబ్రి, బాలరాజు, నాగరాజు, మంజునాథ్,నారాయణస్వామి,వెంకటస్వామి,దయ,ఆదిల్, అంజి, చాన్‌బాషా, నిసార్, చల పాల్గొన్నారు.

## ఇంట్లో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య!



**కుప్పం, మే 28 ప్రభాతవార్త :** ఓ వ్యక్తి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం వెలుగుచూసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. కుప్పం పట్టణం గుండూరావు వీధిలో కృష్ణాచారి (45) అనే వ్యక్తి నివాసం ఉ ంటున్నాడు. ఇతను ప్రైవేట్ బస్ డ్రైవర్‌గా పనిచేసేవాడు. అయితే మంగళవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఆర్థిక లావాదేవీలే కారణమని కుటుంబీకులు పేర్కొంటున్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాన్నిపంచనామాకుతరలించికేసునమోదుచేసి దరా ్యప్తు చేస్తున్నారు.

## జిల్లాలో విస్తృతంగా యోగాపై శిక్షణ కార్యక్రమాలు



– జూన్ 21 దాకా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ

**కుప్పం, మే 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లాలో యోగాపై శిక్షణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మే 21నుంచి జూన్ 21వరకు యోగాంధ్ర కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిన విషయం విదితమే. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రాష్ట్రంలోని విశాఖపట్నంలో భారీ ఎత్తున నిర్వహించనున్నారు. ఈకార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ప్రముఖులు హాజరవుతారు. మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమీషనర్లు, మండలాల్లో ఎంపిడిఒలు ఈ శిక్షణ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు. వివిధ శాఖల అధికారులు, వైద్యులు, ఉపాధిహామీ, ఐసిడిఎస్ సిబ్బంది, ప్రజలు శిక్షణ కార్యక్రమాలకు హాజరవుతున్నారు.

## ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ ఆదర్శం : కలెక్టర్

**చిత్తూరు, మే 28 ప్రభాతవార్త:** స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలు పురస్కరించుకుని డిఆర్‌ఓ మోహన్‌కుమార్‌తో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పాలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కీర్తిశేషులు డాక్టర్ ఎన్టీఆర్ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి సాంబశివరావు, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూధన్‌రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారిణి గౌరి, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు యోగా యాప్‌లో నమోదు : కలెక్టర్

**చిత్తూరు, మే 28 ప్రభాతవార్త:** ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు యోగా యాప్‌లో నమోదు కావాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపునిచ్చారు. యోగాంధ్రా–2025 కార్యక్రమాల నిర్వహణపై బుధవారం కలెక్టరేట్ నుండి కలెక్టర్ సుమిత్‌కుమార్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని యోగాపై అవగాహన పెంచడానికి మండల, గ్రామస్థాయి వరకు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించే యోగాంధ్రా కార్యక్రమాలకు సంబంధించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 21 నాటికి ప్రతి ఒక్కరికి యోగాపై అవగాహన కలిగి, సాధన చేసే విధంగా వుండాలని స్పష్టం చేశారు. జిల్లాలో పెద్ద ఎత్తున యోగా యాప్‌లో నమోదు చేసుకుని ఇతర జిల్లాలకు చిత్తూరు జిల్లా ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ముగ్గురు నిందితులు అరెస్టు

**గుడిపాల, మే 28 ప్రభాతవార్త:** ట్రాక్టర్ దొంగతనం చేయడంతో పాటు ఆరు ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసిన ముగ్గురు నిందితులను గుడిపాల పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిత్తూరు–వేలూరు జాతీయ రహదారిలో పానాటూరు కృష్ణా గ్రానైట్స్ వద్ద రహదారి ప్రక్కన పార్కింగ్ చేసి వున్న ట్రాక్టర్ ఈ నెల 16వ తేదీ అర్ధరాత్రి దొంగతనానికి గురైంది. ట్రాక్టర్ యాజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్ఐ రామ్మోహన్‌కు ఈ కేసు దర్యాప్తులో పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. చీలాపల్లి క్రాస్ వద్ద పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కలికిరి మండలానికి చెందిన అవినాష్‌రెడ్డి(31), నితీష్‌కుమార్(19) వీరితో పాటు దొంగతనానికి పాల్పడిన ఒక మైనర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వీరిని విచారించిన ఎస్ఐ రామ్మోహన్‌కు వీరు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి కేసులు నమోదైనట్లు తెలిసింది.

## ప్రజల ఆశాజ్యోతి ఎన్టీఆర్

**గుడిపాల, మే 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని మండల తెలుగుదేశం అధ్యక్షులు సుబ్రమణ్యంనాయుడు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు తండ్రి గురజాల చెన్నకేశవులు నాయుడులు పేర్కొన్నారు. గుడిపాల మండల తెలుగుదేశం కార్యాలయంలో బుధవారం 102వ ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యంనాయుడు, గురజాల చెన్నకేశవులు నాయుడులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే అన్న క్యాంటీన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బాలాజీనాయుడు, సాంబశివనాయుడు, అనిల్‌కుమార్, సుమతి మురళీ, హేమాద్రినాయుడు, బాలసుబ్రమణ్యం, అరుణ్‌కుమార్, సుబ్రమణ్యంగౌడ్, గోపి, ఇతర టిడిపి నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామిడి దిగుబడిని ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**బంగారుపాళ్యం, మే 28 ప్రభాతవార్త:** మామిడి దిగుబడిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు నాయకులు ఆవుల శాంతమూర్తి ఓ ప్రకటనలో కోరారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని రైతులు మామిడి సాగు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లేదని ఆరోపించారు. చిత్తూరు జిల్లాలో సుమారు 1.14 లక్షల హెక్టార్లలో మామిడి సాగు వుందని, దాదాపుగా 16 లక్షల టన్నుల మామిడి ఉత్పత్తి ప్రతి ఏడాది జరుగుతుందన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది ప్రారంభంలోనే మామిడికి ఆశించిన స్థాయిలో ధర లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడిపై ప్రభుత్వం అందిస్తున్న బీమా సౌకర్యం మే 30కే పూర్తి కావస్తున్నదని, కానీ దిగుబడి జులై నెలాఖరు వరకు వుంటుందన్నారు. ప్రభుత్వమే జిల్లాలో నాలుగు మామిడి గుజ్జు పరిశ్రమలను ఏర్పాటు చేసి దిగుబడిని కొనుగోలు చేయాలని సూచించారు

## బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ఎన్టీఆర్

**పాలసముద్రం, మే 28 ప్రభాతవార్త:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ పేర్కొన్నారు. జిడినెల్లూరు నియోజవకర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ ఆదేశాల మేరకు పలు చోట్ల ఎన్టీఆర్ జయంతి వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పాలన ప్రవేశ పెట్టిన ఘనత తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**తవణంపల్లె, మే 28 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్‌టి రామారావు జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రం తవణంపల్లెలో అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల టీడీపీ ఆధ్వర్యంలో స్థానిక సంతగేటు వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశం జెండాను ఆవిష్కరించారు. ఆసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దిలీప్, మధుకుమార్, బంగారుపాళ్యం ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడు, నాయకులు వెంకటేశ్వర చౌదరి, కోదండయ్య, గోపియాదవ్, వెంకటస్వామి, చిట్టెమ్మ, వినాయకం, శరవణ కుమార్, భాస్కర్‌యాదవ్‌లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇదిలా వుండగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ టి.హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఈఓపీఆర్డీ రాఘవేంద్రరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**తవణంపల్లె, మే 28 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్‌టి రామారావు జయంతి వేడుకలను బుధవారం కాణిపాకంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. అగరంపల్లె కూడలిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లను పంచిపెట్టారు.స్థానిక ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి మరువలేని యుగపురుషుడు ఎన్టీఆర్

– తెదేపా రాష్ట్ర కార్యదర్శి గోపినాథ్



**కుప్పం, మే 28 ప్రభాతవార్త :** తెలుగుజాతి మరువ లేని యుగపురుషుడు దివంగత ఎన్టీఆర్ అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపినాథ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో, కుప్పం బస్టాండులో ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో తెదేపా అధినేత, సిఎం చంద్రబాబునాయుడు నడుస్తూ పేదరికం లేని సమాజం కోసం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి వెంకటేష్, తెదేపా నేతలు నాను, సుబ్బు, దయాకర్, పిఎస్ సతీష్, ముజీబ్, నరసింహులు, మంజు, ఉమేర్ ఖాన్, ఇ మ్రాన్, మతీన్,జనసేన కోఆర్డినేటర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్రవిడ వర్సిటీలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**కుప్పం, మే 28 ప్రభాతవార్త :** దివంగత సిఎం, ద్రవిడ వర్సిటీ వ్యవస్థాపకులు డా॥ ఎన్టీఆర్ 102వ జయంతిని ద్రవిడ వర్సిటీలో ఘనంగా నిర్వహించారు. వర్సిటీలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి విసి ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య శ్యామల, ప్రిన్సిపాల్ విజయవర్ధిని, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కడ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి



**కుప్పం, మే 28 ప్రభాతవార్త :** దివంగత సిఎం ఎన్టీఆర్ జయంతిని అధికారికంగా కుప్పం ఏరియా డెవలప్‌మెం ట్ అథారిటీ (కడ) కార్యాలయంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, కడ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హాకింగ్స్ పాఠశాలలో ప్రత్యేక దువా కార్యక్రమం





**కుప్పం, మే 28 ప్రభాతవార్త :** కుప్పం సమీపంలోని హాకింగ్స్ పాఠశాలలో బుధవారం ముస్లిం మత గురువులు ప్రత్యేక దువా (ప్రార్థన) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు శాంతికి నిదర్శనమన్నారు. ఏదేని సమస్యలు తలెత్తితే ఐకమత్యంగా ముందుకుసాగాలన్నారు. పాఠశాలలో చదివే పిల్లల చదువులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకుసాగాలని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. స్కూల్ ఛైర్మన్ హాఫీజ్‌కు సంఘీభావ ం తెలిపారు. ఛైర్మన్ హాఫీజ్ మాట్లాడుతూ పాఠశాల నిర్వహణపై ప్రజలు ఎలాంటి పుకార్లు నమ్మవద్దని కోరారు. సిబిఎస్ఇ సిలబస్‌లో 1–12 తరగతులు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మతగురువులు మౌలానా మతీన్, మౌలానా ముజమ్మిల్, బర్కత్, హిదాయత్, ఆర్ఆర్ హాస్పిటల్ ఛైర్మన్ సురేష్ మునిరత్నం, స్కూల్ డైరెక్టర్ షబ్బీర్, స్థానిక మైనార్టీలు, మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కుప్పం,మే 28 ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 102వ జయంతిని కుప్పం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ శ్రీనివాసరావు అధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారికంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి కమీషనర్‌పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ పి.డి. వికాస్ మర్మత్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కౌన్సిలర్ల తరపున నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటిడిపి నేతలచే ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



**కుప్పంరూరల్, మే 28 ప్రభాతవార్త :** దివంగత సిఎం ఎన్టీఆర్ జయంతిని ఐటిడిపి నేతలు ఘనంగా జరుపుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి ఉపాధ్యక్షుడు బాలాజీ, యూనిట్ ఉదయ్, లోకేష్, బాలానాయుడు, సురేష్, జ్యోతీష్, షణ్ముగం పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లలో ఎన్టీఆర్ జయంతి

**చిత్తూరు, మే 28 ప్రభాతవార్త:**

చిత్తూరు వన్‌టౌన్, టుటౌన్ పోలీస్ స్టేషన్లలో బుధవారం 102వ ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఇన్స్‌పెక్టర్లు మహేశ్వర్, నెట్టికంతయ్యలు ఘనంగా నిర్వహించారు. వన్‌టౌన్‌లో ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్, టుటౌన్‌లో ఇన్స్‌పెక్టర్ నెట్టికంతయ్యలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో వన్‌టౌన్, టుటౌన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## తెలుగుజాతికి దిశానిర్దేశం చేసింది ఎన్టీఆర్ : తేదేపా



**చౌడేపల్లి, మే 28 ప్రభాతవార్త :** తెలుగుజాతి గౌరవాన్ని నేల నాలుగు చెరగులా వ్యాపింప చేసిన ఘనత స్వర్గీయ నందమూరి తారకరామారావుకు దక్కుతుందని మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 102వ జయంతిని పురష్కరించుకొని స్థానిక బస్టాండులో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలేసి ఘనంగా నివాళులర్పించారు. తేదేపా ఆవిర్భావానికి ముందు తర్వాత రాజకీయ చరిత్రను, రాష్ట్ర భవిష్యత్తు తిరగరాసిన చరిత్ర వుందన్నారు. తేదేపా నాయకులు నారాయణరాజు, బోయకొండ సుబ్బు, పూల చంద్రమౌళి, ఆవుల రామచంద్రయ్య, ఎం.రాజారెడ్డి, అడవి రమణ, పవన్‌కుమార్, వెంకట్రమణ, చెంగల్రాయుడు, చిన్ని, కళ్యాణ్, సురేష్, అధిక సంఖ్యలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవితాన్ని ఆధీనంలోకి తెచ్చుకోవడమే యోగా



**చౌడేపల్లి, మే 28 ప్రభాతవార్త :** ఎలాంటి ఒడిదుడుకులకు లోను కాకుండా జీవితాన్ని ఆధీనంలోకి తెచ్చుకోవడమే యోగా అని ఎంపిడిఓ లీలామాధవి అన్నారు. యోగాంధ్రలో భాగంగా స్థానిక ఉన్నతపాఠశాల ఆవరణంలో మండలంలోని అధికారులచే యోగాసనాలు వేయించారు. అనంతరం యోగా వల్ల మనసు, శరీరానికి కల్గే లాభాలను వివరించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**చిత్తూరురూరల్, మే 28 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను చిత్తూరు ఎమ్మెల్యే జగన్‌మోహన్ కార్యాలయం ప్రజాదర్బార్‌లో బుధవారం ఎమ్మెల్యే తండ్రి, జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవులనాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుర్పించారు.మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, తెదేపా అధికార ప్రతినిధి సురేంద్రకుమార్, మాజీ మేయర్ సుబ్రీ, కాజూరు బాలాజీ, గుడిపాల మండల పార్టీ కన్వీనర్ సుబ్బరాయుడు, పలువురు ఇన్‌ఛార్జీలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

***పివికెయస్ కళాశాల:*** తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి, గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని కళాశాల ప్రిన్సిపాల్ జీవన్‌జ్యోతి కొనియాడారు. పివికెయస్ కళాశా లలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పి ంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల సూపరింటెండెంట్ విజయ కుమార్, చరిత్ర అధ్యాపకులు రెడ్డిభాషా, ఇతర అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నందమూరి జయంతి



**పుంగనూరు రూరల్, మే 29 ప్రభాతవార్త :** వెండితెర వేల్పు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు సివిరెడ్డి, మాధవరెడ్డిల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సీనియర్ నాయకురాలు రత్నమ్మ తదితరుల సారథ్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## తూతూ మంత్రంగా సినిమా థియేటర్ల తనిఖీలు

**పలమనేరు,మే 28 ప్రభాతవార్త:** పలమనేరు పట్టణంలో 4 సినిమా థియేటర్లను రెవెన్యూ అధికారులు తూతూమంత్రంగా తనిఖీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పలమనేరులోని సినిమా థియేటర్లను బుధవారం తహశీల్దార్ ఇన్బనాదన్ తనిఖీ నిర్వహించారు.ఈ మేరకు పట్టణంలో థియేటర్లలోని దుకాణాలను, థియేటర్ల నిర్వహణ, మరుగుదొడ్లను నిర్వహణను ఆయన తనిఖీ చేశారు. అయితే ఉన్నతాధికారుల సూచన మేరకు సినిమా థియేటర్లను అధికారులు తూతూ మంత్రంగా తనిఖీ నిర్వహిస్తున్నారని,నూతన సినిమాలు విడుదల సమయంలో ప్రభుత్వం సూచించిన ధరలకన్నా అధిక ధరలకు టికెట్లను విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : కమీషనర్

**పలమనేరు,మే 28ప్రభాతవార్త:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని పలమనేరు మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న యోగా శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం కమీషనర్ ఆధ్వర్యంలో పలు శాఖల అధికారులు,సిబ్బంది స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి

**గంగవరం,మే 28ప్రభాతవార్త:** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని మండల ప్రధాన వైద్యులు డా.శ్రీనివాసులు విద్యార్థులకు సూచించారు.బుధవారం రుతుక్రమం ఆరోగ్యం,పరిశుభత దినోత్సవం సందర్భంగా మండలంలో ఆయన ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు వాటిపై అవగాహన కల్పించే బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్య ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ సమావేశం

**పుంగనూరు, మే 28 ప్రభాతవార్త :** మున్సిపల్ సాధారణ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు జరగనున్నట్లు కమిషనర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఛైర్పర్సన్ అలీమ్ బాషా అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తప్పక హాజరు కావాలని కోరారు.

## 31న ఛలో వరంగల్

**పుంగనూరు, మే 29 ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను స్వాగతించేందుకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలను రావాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బి నర్సింలు కోరారు. 31న ఆయన వరంగల్‌కు వస్తున్న సందర్భంగా వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

## తూనిక యంత్రాల తనిఖీ తప్పనిసరి



**వెదురుకుప్పం, మే 28 ప్రభాతవార్త :** చౌకధరల దుకాణాల తూనిక యంత్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయించుకోవాలని కొలతలు తూనికల ఇన్స్‌ఫెక్టర్ జి.ప్రసాద్ అన్నారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తూనిక యంత్రాలను తనిఖా చేశారు. కూటమి ప్రభుత్వం నిత్యావసర వస్తుల పంపిణీలో కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో తిరుపతికి చెందిన తూనికల కొలతల ఇన్స్‌ఫెక్టర్ ప్రసాద్, విజన్‌టెక్ టెక్నీషియన్ అనిల్ యంత్రాలను పరిశీలించారు. మండలంలో 41 చౌకధరల దుకాణాలు ఉండగా అందరు డీలర్లు వారి వారి యంత్రాలను తనిఖీ చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్‌ఫెక్టర్ మాట్లాడుతూ కొలతలు సక్రమంగా ఉన్నాయని కొన్ని యంత్రాలు సాంకేతిక లోపాలు ఉన్నట్లు గుర్తించామని వాటిని మరమ్మతు చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూఇన్స్‌ఫెక్టర్ లావణ్య, మండల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర రిజిస్ట్రేషన్ ప్రాజెక్టుపై అవగాహన



**తిరుపతిరూరల్, మే28 ప్రభాతవార్త:** వార్షిక క్రెడిట్, జీవనోపాధి ప్రణాళిక, హెచ్‌ఎల్‌పి, ఎంసిపి యోగాంధ్ర రిజిస్ట్రే షన్ ప్రాజెక్టు అమలు చేస్తున్న కార్యక్రమాలపై ప్రాజెక్టు డైరెక్టర్ అవగాహన కల్పించారు. బుధవారం తిరుపతిరూరల్ మండల పొదుపు సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనార్టీ ఋణాలకు ధరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ రామచంద్ర సూచించారు. డిపియం ఐబి, ఏపిఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి సాగులో ఈగ యాజమాన్య పద్ధతులు



**చంద్రగిరి, మే 28 ప్రభాతవార్త:** మారిడి పంట పరిపక్వదశకు చేరుకున్న క్రమంలో రైతులు ఈగ యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానవన మండల అధికారి ఎస్.శైలజ సూచించారు. మండల పరిధిలోని భీమ వరం, చిన్నరామాపురం, పాకాల మండలం దామలచెరువు, మొగరాల, పదిట్లబైలు రైతులకు ఈగ యాజమాన్యపద్ధతులపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా మామిడి నాణ్యత పరిరక్షణకు వినియోగించ వలసిన మందులను సూచించారు. పండు ఈగ ఎర బుట్టల వివరాలకు రైతు సేవా కేంద్రంలోని సిబ్బంది సంప్రదించాలని సూచించారు.

## తిరుచ్చి వాహనంపై రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు



**చంద్రగిరి, మే 28 ప్రభాతవార్త:** శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం రోహిణీ నక్షత్రాన్ని పురస్కరించుకుని రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు బంగారు తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారికి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్‌కు ఘనంగా నివాళి



**వడమాలపేట, మే 28 ప్రభాతవార్త:** ప్రముఖ నటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. వడమాలపేటలోని పార్టీ కార్యాలయంలో ఎన్‌టీఆర్ చిత్రపటాన్ని ఉంచి నివాళులర్పించారు.కార్యక్రమంలో తహసీల్దార్ జరీనా, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, నాయకులు ధనంజయనాయుడు, దాముయాదవ్, శివరాయల్, వెంకటయ్య, లక్ష్మీప్రసన్న, శేషాద్రి యాదవ్, పెద్దబ్బరాజు, అదెయ్య, శేఖర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజుని బ్రహ్మోత్సవాలకు విచ్చేయండి



**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి గోవిందరాజ స్వామి ఆలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని ఆలయ అర్చకులు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును ఆలయ ఈఓ విఆర్‌శాంతి ఆహ్వానపత్రిక అందజేశారు.

## బార్బర్ షాపుపై దాడి చేసిన వారిపై కేసు

**శ్రీరంగరాజపురం, మే 28 ప్రభాతవార్త:** బార్బర్ షాపు నడిపే వ్యక్తిపై దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేశారు. ఎస్ఐ సుమన్ వెల్లడించిన వివరాల మేరకు మండల పరిధిలోని పిళ్ళారికుప్పం క్రాస్ రోడ్డులో బార్బర్ షాపులో పని చేసే వ్యక్తిని చిన్నతయ్యూరు గ్రామంకు చెందిన ప్రశాంత్, చందు, ఉదయ్ ముగ్గురు యువకులు మద్యం సేవించి బార్బర్ షాపులో పని చేస్తున్న వ్యక్తిని అకారణంగా కొట్టారు. ఈ ఘటన తెలుసుకున్న నగరి డిఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ ఆదేశాల మేరకు ఎస్ఐ సుమన్ బార్బర్ షాపుపై దాడికి పాల్పడ్డ ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి వారిని బుధవారం తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారు ఎదుట బైండోవర్ చేసి రిమాండ్‌కు తరలించారు. మండల పరిధిలో ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సుమన్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఎన్టీ రామారావుకి ఘన నివాళి అర్పించిన ఎస్పి

తిరుపతి కార్పొరేషన్, మే 28, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ హర్షవర్ధర్ రాజు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ క్రమశిక్షణ, పట్టుదల భావి తరాలకు స్ఫూర్తిదాయకమని, వారి నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ కీర్తిని, తెలుగు ప్రజలకు, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## సైనిక్ స్కూల్ ప్రవేశపరీక్షల్లో సత్తాచాటిన గురుసాత్విక



**శ్రీకాళహస్తి, మే 28 ప్రభాతవార్త :** పట్టణంలోని జయరామారావు వీధిలో ఉన్న సరస్వతీబాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరోతరగతి చదువుతున్న విద్యార్థిని జనమాల గురుసాత్విక ఆలిండియా సైనిక స్కూల్ ప్రవేశపరీక్షల్లో అర్హత సాధించి తన సత్తాచాటుకుంది. ఈసందర్భంగా శ్రీకాళహస్తి మాజీ ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి, మరియు దేవస్థానం మాజీ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు చిన్నారిని సత్కరించి చదువులతల్లి సరస్వతీదేవి చిత్రపటాన్ని బహూకరించి ఆశీర్వదించారు. మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పే చదువును తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చే విధంగా ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థులకు చదువులతల్లి, గురుదక్షిణామూర్తి చిత్రపటాలను అందించి సత్కరించారు. కార్యక్రమంలో జనమాల గురవయ్య, గోపి, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధన మున్నారాయల్, శ్రీవారి సురేష్, ఉత్తరాజిశరవణకుమార్, కంటా ఉదయ్‌కుమార్, ఆశాకిరణ్, మునిచందు, చారుశీల, కళ్యాణ్, సుధీర్, విజయకుమార్‌రెడ్డి, మునికుమార్, లోక తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి చిత్రపటానికి నివాళులు



**తొట్టంబేడు, మే 28 ప్రభాతవార్త:** మండలంలోని సింగమాల గ్రామంలో పెరుమాళ్‌రెడ్డి బావమరిది కీ.శే.షణ్ముగం శివ కర్మక్రియల్లో పాల్గొనడానికి వచ్చిన మాజీ ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి తొలుత మృతిచెందిన షణ్ముగం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, తొట్టంబేడు ఎంపిపి ఉన్నంనిర్మలవాసుదేవనాయుడు, ట్రస్టుబోర్డు మాజీ సభ్యులు సాధనమున్నారాయల్, శ్రీవారి సురేష్, ఫతాన్‌ఫరీద్, ఉత్తరాజి శరవణ కుమార్, కంటా ఉదయ్, రామచంద్రారెడ్డి, జులేషా, ముని, సుకుమార్ తదితరులు సంతాపం తెలిపారు.

## తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఎన్టీఆర్



**శ్రీకాళహస్తి, మే 5 ప్రభాతవార్త :** తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు జీవిత ప్రయాణం అని పలువురు తెదేపా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు డా.దశరధాచారి, మిన్నల్‌రవి, యం.సుబ్బయ్య, పార్టీసీనియర్ నాయకులు ప్రకాష్‌నాయుడు, పొన్నారావు, గాలిమురళీనాయుడు, లక్కమనేని మధుబాబు, డా.యం.ఉమేష్‌రావు, ముని రాజయాదవ్, షేక్.ఖాదర్‌బాషా, డివి.నారాయణ, వజ్రంకిషోర్, దుర్గాప్రసాద్, వెంకటరమణ, మహబూబ్‌బాషా, కోటచంద్రశేఖర్, భాస్కర్, బాలాజీ, వినయ్, మురళీకృష్ణ, రాజు, భాస్కర్, మణి, మురళీరెడ్డి, కృష్ణమూర్తి, ప్రభాకర్, కిరణ్, వినోద్, వంశీ, వెంకటస్వామి, సుల్తాన్, చాంద్‌బాషా, బాలు, భార్గవ్, రవి, నాగరాజు, రమణ, జయచంద్ర, మునికుమార్, వేణు, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోండి : ఎంఈఓ



**శ్రీకాళహస్తి, మే 5 ప్రభాతవార్త :** యోగా శిక్షణను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని యోగాంధ్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన యోగా మాస్టర్లతో ఈనెల 26 నుంచి 31వ తేదీ వరకు గుర్తించబడిన కేంద్రాల్లో 6 నుంచి 8గంటల వరకు యోగా శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయని ఎంఈవో 2 బాలయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఎన్టీఆర్ పార్కు, మున్సిపల్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భాస్కరపేట, బాబుఅగ్రహారం ఉన్నత పాఠశాలల్లో శిక్షణా తరగతులు జరుగుతున్నాయని పట్టణ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అని బాలయ్య తెలిపారు. అనంతరం మండలంలోని అక్కుర్తి, తొండమనాడు, వాంపల్లి, వాగవేడు పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## డిగ్రీ, పీజీ పరీక్షా ఫీజు నోటిఫికేషన్ విడుదల

తిరుపతి విద్య, మే 28 ప్రభాతవార్త : డాక్టర్ బీఆర్ అంబే డ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ,పీజీ,డిప్లొమా పరీక్షల నోటిఫికేషన్ విడుద లైంది.ఫీజు చెల్లించేందుకు ఈ నెల 31వ తేదీ దాకా గడువు విధించారు.రూ.500 అపరాధ రుసుంతో జూన్ 20 వరకు అవకాశం కల్పించినట్లు ఆ వర్సిటీ తిరుపతి రీజియన్ కోఆర్డినేటర్ మల్లికార్జునరావు తెలిపారు.ఇతర వివరాలకు 73829 29617 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

## గాజులమండ్యం రైటర్‌కు ఘనంగా వీడ్కోలు



**రేణిగుంట,మే 28 ప్రభాతవార్త :** గాజులమండ్యం పోలీస్ స్టేషన్ రైటర్(హెడ్ కానిస్టేబుల్) సారధి నాయుడుకు పోలీస్ స్టేషన్ నందు బుధవారం ఘనంగా సన్మానం చేశారు. పోలీస్ స్టేషన్ నుండి సిఐడి డిపార్ట్మెంట్ కు ఆయన బదిలీ అయ్యారు. ఇప్పటివరకు స్టేషన్ రైటర్‌గా విధులు నిర్వహిస్తూ అందరి దగ్గర వివాద రహితుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన బదిలీ అయిన సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు, రూరల్ సీఐ మంజునాథరెడ్డి, అర్బన్ సీఐ జయచంద్ర, ఏర్పేడు సిఐ శ్రీకాంత్ రెడ్డి, గాజులమండ్యం ఎస్సై సుధాకర్ స్టేషన్ సిబ్బంది శాలువలు కప్పి, పూల బొకేలు ఇచ్చి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

## ఎన్‌టీఆర్ జన్మదిన వేడుకలు



**సత్యవేడు, మే 28 ప్రభాతవార్త:** నిరుపేదల సంక్షేమానికి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారకరామారావు చేసిన సేవలు ఎనలేనివని సత్యవేడు తహసీల్దార్ రాజశేఖర్ అన్నారు. బుధవారం ఎన్‌టీఆర్ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజశేఖర్ తమ సిబ్బందితో కలసి ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ డీటీ త్యాగరాజు, ఆర్ఐ సురేష్, వీఆర్వో వినోద్‌కుమార్, సెల్వం, సామాజిక కార్యకర్త శివానందం తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడులో గంగజతర చాటింపు పొంగళ్లు

**సత్యవేడు, మే 28 ప్రభాతవార్త:** సత్యవేడులో గంగమ్మజాతర నేపథ్యంలో బుధవారం సత్యవేడు పట్టణంలో చాటింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గంగమిట్ట వద్ద మహిళలు తమ ఇళ్ళ వద్ద తయారు చేసుకున్న అంబళ్ళను తీసుకొచ్చి పోశారు. అనంతరం సదవాలమ్మ ఆలయం వద్ద పొంగళ్ల పెట్టి అమ్మవారికి నైవేద్యం చేసి గంగజాతరకు ఎటువంటి ఆటంకాలులేకుండా చూడాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మహానాడులో టీడీపీ నేతలు

**విజయపురం, మే 28 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కడప జిల్లాలో నిర్వహిస్తున్న రెండవ రోజు మహానాడుకు బుధవారం మండలం నుంచి సుమారు 90 మంది తరలివెళ్లారు. మహానాడులో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి చినబాబును కలిశారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, నాయకులు గజేంద్రనాయుడు, గుణభూషణమ్మ,దశరథరాజు, బాలాజీనాయుడు, అశోక్, నారాయణరాజు, వేణుగోపాల్ నాయుడు, గుణశేఖర్‌రెడ్డి, హరికృష్ణ, రవిరాజు, పురుషోత్తం, మురళీనాయుడు, శివలింగం, మురళి పాల్గొన్నారు.

## నిలిచి ఉన్న రోడ్డు రోలర్‌ని ఢీకొని యువకుడు మృతి

**విజయపురం,మే 28 ప్రభాతవార్త:** నిలిచి ఉన్న రోడ్డు రోలర్‌ని ఢీకొని యువకుడు తమిళసెల్వం(24) మృతి చెందిన సంఘటన మండలంలోని పన్నూరు దళితవాడ వద్ద బుధవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం మేరకు... మండలంలోని ఇష్టకామేశపురానికి చెందిన తమిళసెల్వం వ్యక్తిగత పనుల నిమిత్తం కనకమ్మసత్రం ద్విచక్రవాహనంలో బయలు దేరాడు. మార్గమధ్యంలో పన్నూరు దళితవాడ సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద నిలిచి ఉన్న రోడ్ రోలర్‌ని అదుపు తప్పి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంగా తెలిపారు.

## యోగపై శిక్షణ

**సోమల, మే 28 ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా జూన్ 21వ తేదీ నిర్వహించే యోగ దినోత్సవం సందర్భంగా పలువురికి ఎంపీడీవో కార్యాలయం నందు శిక్షణ ఇచ్చారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు వివిధ పంచాయతీల నుంచి ఎంపిక చేసిన వ్యక్తులకు మండల పరిషత్ మీటింగ్ హాల్ నందు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నారాయణతో పాటు పలువురు గ్రామ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నగరపాలక సంస్థలో ఎన్టీఆర్ జయంతి



**తిరుపతి కార్పొరేషన్, మే 28, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వర్గీయ రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్ర పటానికి కమిషనర్ ఎన్.మౌర్య, స్టేట్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని కృష్ణ, కార్పొరేటర్ నారాయణ పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం



**తిరుపతి హెల్త్, మే 28 ప్రభాతవార్త :** మాజీ సీఎం స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని రీచ్ గ్లోబల్ పౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రమేష్‌నాథ్ లింగుట్ల ఆధ్వర్యంలో బుధవారం రుయా ఆస్పత్రి ఆవరణంలో రోగులు, వారి సహాయకులకు అన్నాదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగుట్ల మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయ నాయకుడిగా, సినీ నటుడుగా ఏపీ ఉమ్మడి రాష్ట్రాల ప్రజల మనస్సులను దోచుకున్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డాక్టర్ మొర్రి మేకల దేవరాజులు, సాంబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల నియంత్రణ అధికారిగా సురేంద్ర



తిరుపతి విద్య, మే 28 ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారిగా యస్వీయూ లైబ్రేరియన్ ఆచార్య కె. సురేంద్ర బాబును నియమిస్తూ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అప్పారావు,రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఉత్తర్వులు అందజేశారు.సురేంద్ర బాబు దశాబ్ద కాలంగా యస్వీయూ గ్రంథాలయ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.25 సంవత్సరాలుగా అధ్యాపకులుగా యస్వీయూలో పనిచేస్తున్నారు.

## మలబార్ సేవా కార్యక్రమాలకు రూ.150 కోట్లు



**తిరుపతి విద్య, మే 28 ప్రభాతవార్త :** బంగారు,వజ్ర ఆభరణాల వ్యాపారంతో పాటు సమాజ హితం కాంక్షిస్తూ బలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గ్రూప్ సంస్థ దేశ వ్యాప్తంగా 2025-26 ఏడాదికి సామాజిక కార్యక్రమాలకు రూ.150 కోట్లు కేటాయించినట్లు ఆ షోరూం హెడ్ రెజీష్ తెలిపారు.మలబార్ గ్రూప్ అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల ప్రచార రథాన్ని శుక్రవారం బాలాజీ కాలనీలోని మలబార్ గోల్డ్ అండ్ షోరూం వద్ద ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలబార్ గ్రూప్ వార్షిక సీఎస్ఆర్ బడ్జెట్లో కొంత శాతం నిధులు సేవా కార్యక్రమాలు ఖర్చు చేయనున్నట్లు తెలిపాడు.మలబార్ గ్రూప్ సామాజిక సేవా కార్యక్రమాలు అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో డెప్యూట మేయర్ మునికృష్ణ, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## వాడ వాడల్లో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు



**శ్రీకాళహస్తి,మే 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని వాడ వాడల్లో యుగపురుషుడుగా కీర్తించబడుతున్న స్వర్గీయ ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని మూల మూలల్లో ఎన్‌టిఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని బేరివారి మండపం కూడలిలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి మాజీ కౌన్సిలర్ భీమాల మునికృష్ణయ్యల సారధ్యంలో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి హాజరయ్యారు. మొదట పార్టీ కార్యాలయంలో తరువాత ఆర్‌టిసి బస్టాండు వద్ద గల ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం జరిపారు. ఈ సందర్భంగా రిషితారెడ్డి మాట్లాడుతూ యుగపురుషుడుగా, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగువారి ఆరాధ్య దైవం తెలుగు ప్రజల ఆత్మగౌరవం ప్రపంచానికి తెలుగువారి సత్తా చాటి దేశ నలుమూలల్లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు అన్నారు. ఈ సంబరాల్లో తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజా నాయుడు, వాకచర్ల గుర్రప్పశెట్టి,,మైనారిటి నాయకులు షాకిర్ అలి,ఖాదర్‌బాషా, జీలాని సుబ్బయ్య, డివి నారాయణ,గోపినాధ్, వెంకటేశ్వచౌదరి,కె.వి ప్రతాప్, మురళి, ఎంఎస్‌రెడ్డి, ఆర్ముగం, భాస్కర్ గౌడ్, వెంకటరమణ, ఆస్మత్, ఆశోక్, ఖాదర్‌వలి, ప్రవీణ్ చౌదరి, బాలాజి, శివారెడ్డి,మణి, శేఖర్, కరీం, సిద్దులయ్య, మహిళా నాయకులు సుమతి, మల్లీశ్వరి, రేణాకాదేవి, కుమారి,అనూషా, అమరావతి, పద్మ, చంద్రకళ, చంద్రమ్మ, సుభాషిణి, అమ్ములు, మాధవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసినా పట్టించుకోరా?!

**శ్రీకాళహస్తి,మే 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మండలం కలవగుంట పంచాయతీ పరిధిలోని కోట దళిత వాడలో 30సంవత్సరాలుగా ఉన్న విద్యుత్ పోల్‌ను ధ్వంసం చేసినట్లు ఫిర్యాదు చేసినా సంబంధిత విద్యుత్ అధికారులు పట్టించు కోలేదని వాపోతున్నారు. వివరాలుల ఇలా ఉన్నాయి.ఈ స్థంబాన్ని గ్రామానికి చెందిదిన యువకులు కక్షసాధింపుగా సిమిటిలతోనూ, గొడ్డలితో, పగలకొట్టి కూలదోసి కరెంటు పోల్‌ను ధ్వంసం చేసారు.ఇది ఆలయానికి విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ పోల్ అని చెబుతున్నా పట్టించుకోక పోగా కత్తులతో బెదిరించారని వివరించారు.శ్రీకాళహస్తి మండల ఎడిఇ,ఏఇలకు లైన్‌మెన్‌లకు వివరించినా ప్రభుత్వ ఆస్తి ధ్వంసం చేసినా వారుకూడా పట్టించుకోలేదని వాపోతున్నారు.

## నడిరోడ్డులో గుంత...ఏమారితే తంటా!



**శ్రీకాళహస్తి,మే 28 ప్రభాతవార్త :** పట్టణంలో చేపల మార్కెట్ నుంచి నూర్ మస్‌జిద్ వరకు గతుకుల రోడ్డుకు అతుకులు వేయటానికి అస్మదీయులకు పనులు అప్పగించారు. ఇక్కడ రోడ్డుకు వేసిన అతుకులపై సిమెంటు గుల్ల పోసి చేతులు దులుపుకున్నారు. దానికి కనీసం క్యూరింగ్ చేయక, ఇక ఈ మార్గంలోనే మసీదు సర్కిల్‌లో నడిరోడ్డుపై ఓ గుంత ఏర్పడింది. ఇక్కడ నాలుగు ప్రాంతాల నుంచి వాహనాలు, జనం వస్తారు. ముఖ్యంగా వర్షాకాలం ఈ గుంత రోడ్డు మధ్యలో ఉండటంతో వర్షపునీటిలో కనబడదు. దాంతో వాహనాలు వస్తే ముందు చక్రాలు గుంతలో పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. మున్సిపల్ ఇంజనీర్లు ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత మరమ్మతులు చేపట్టి జనం ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

## రామానుజపల్లి రాములగుడి కుంబాభిషేకం



**శ్రీకాళహస్తి రూరల్,మే 28 ప్రభాతవార్త:** ఏర్పేడు మండలం రామానుజపల్లి గ్రామంలో కొత్తగా శ్రీరాముల వారి మందిరాన్ని నిర్మించారు.గ్రామంలో ఆధ్యాత్మిక చింతన వెల్లి విరియటానికి గ్రామస్థులు భాగస్వామ్యంతో రామమందిరాన్ని నిర్మించారు. ప్రత్యేక విగ్రహాన్ని స్థానిక ఆచారం మేరకు కుంబాభిషేక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఇక్కడ ఏర్పాటు చేసిన కలశాలు,హోమాల సందర్భంగా బుధవారం స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి ముఖ్యఅతిధిగా హాజరు కాగా కుంబాభిషేకం కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమాలకు రిషితారెడ్డితో పాటు మాజీ శ్రీకాళహస్తి పట్టణ మహిళా అధ్యక్షురాలు బూడివాకం రేణుకమ్మ,పట్టణ అధ్యక్షురాలు సుమతి, రాజకుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.కలశాల నీటితో అభిషేకించారు.ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో రిషితారెడ్డికి తీర్థ ప్రసాదాలను అందించారు.

## కేవీబీపురంలో ఎన్‌టీఆర్ జయంతి వేడుకలు

**కేవీబీ పురం, మే 28 ప్రభాతవార్త:** కేవీబీ పురం మండలంలో పలు గ్రామాలతో పాటు అధికారిక కార్యాలయాల్లోను ఎన్‌టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుజాతి గర్వించదగ్గ మహానేత నటసార్వభౌమ నందమూరి తఆరక రామారావు జయంతి సందర్భంగా కేవీబీ పురం మండల రెవెన్యూ కార్యాలయంలో, మండల అభివృద్ధి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామాంజులనాయుడు, తిరుపతి పార్లమెంట్ రైతు అధ్యక్షుడు కనపర్తి గోపినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునిరత్నం, ఎంపీడీవో, ఏపీవో, ఏపీవో, వీఆర్‌వోలు, తిరుపతి పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్‌రెడ్డి, జనసేన అధ్యక్షుడు థామస్, బీసీసెల్ అధ్యక్షులు రామచంద్రయ్య, రాయపేడు సర్పంచ్ బాలాజీ, మాజీ సర్పంచ్ వెంకటేష్, మోడల్ స్కూలు వైస్ ఛైర్మన్ సంధ్యా మునికృష్ణ, మాజీ ఎంపీటీసీ మునికృష్ణయ్య, సురేష్‌వర్మ, రమేష్, బాబ్జి, వెంకటరెడ్డి, భాస్కర్, యువ నాయకులు బాలు అఖిల్, నాగరాజు,చిరంజీవి,మునస్వామి,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## బంగారమ్మ జాతరకు సర్వం సిద్ధం



**శ్రీకాళహస్తి, మే 25 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా పిచ్చాటూరు రోడ్డులోని బంగారమ్మ కాలనీలో వెలసిన బంగారమ్మ అమ్మవారి ఆలయంలో జాతర సంబరాలు మొదలయ్యాయి. ఈనెల 30, జూన్ 1 తేదీల్లో శుక్రవారం అమ్మ వారి ఆలయం వద్ద అంబళ్ళు, జూన్ 3న మంగళవారం ఉదయం అభిషేకం, అంబళ్ళు, మరియు గెరిగ పూజ ఉదయం మైలముగ్గు, మద్యాహ్నం పోతురాజుముగ్గు, సాయంత్రం పొంగళ్ళు, రాత్రి అమ్మవారి గ్రామోత్సవం, జూన్ 4వతేదీ బుధవారం అభిషేకం, అలంకారం, అమ్మవారి ముగ్గు, సాయంత్రం కుంభం, అనంతరం గ్రామోత్సవం, నిమజ్జనం ఉంటుందని ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి తెలిపారు.

## తెలుగు జాతికి వన్నెతెచ్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆం



**రేణిగుంట, మే 28 ప్రభాతవార్త :** తెలుగుజాతి గౌరవాన్ని కాపాడడమే కాక జాతికి వన్నెతెచ్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని టిడిపి నేతలు ఉద్ఘాటించారు. రేణిగుంట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేణిగుంట క్లస్టర్ ఇంచార్జ్ పుష్ప నాదం, తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, టిడిపి నేతలు జగదీష్, అడ్వకేట్ ఉదయ్ కుమార్ రెడ్డి, కొరియర్ రవి, కన్నన్ రెడ్డి, దినేష్ కుమార్, సంపత్, సుధా, మణి, చైతన్య, గౌసి, కొండా భాస్కర్ రెడ్డి, అన్నాసంపల్లి భాస్కర్ రెడ్డి, బాబు, ఎలుమలై రెడ్డి, బుల్లెట్ బాబు, వెంకట ముని యాదవ్, అంబికా పతి నవాబ్, మేరీ, పాల్గొన్నారు...

# తిరుపతి డివిజన్

## కారణజన్ముడు ఎన్టీ రామారావు



**తిరుపతిరూరల్, మే28 ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు కారణజన్ముడని తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని పెరుమాళ్ళపల్లిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల క్యాతి విశ్వవాప్తం చేసిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ మండల నాయకులు కత్తి సుధాకర్, కిశోర్‌రెడ్డి, సోముశేఖర్‌రెడ్డి, నాగూరు శ్రీనివాసులు, కాయం వెంకటేష్ పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఆత్మగౌరవానికి రూపం ఎన్టీఆర్



**తిరుపతిరూరల్, మే28 ప్రభాతవార్త:** తెలుగుజాతి ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం ఎన్టీ రామారావు అని వెంకటపతినగర్ టిడిపి అధ్యక్షుడు ఉసిరిపాటి శ్రీనివాసులు అన్నారు. ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకుని బుధవారం జూపార్కు ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిశేకం నిర్వహించి, పూలమాలవేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, పాతకాల్వ పరమేశ్వరరెడ్డి, బాలయాదవ్, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**తిరుపతి హెల్త్, మే 28 ప్రభాతవార్త :** స్విమ్స్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు.ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు, ఉప కులపతి డాక్టర్ ఆర్.వి కుమార్ స్విమ్స్ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ డైరెక్టర్ దిలిప్‌కుమార్, సీఏవో దేవరకొండ గోపి, ఏడీ (పీఆర్) రాజశేఖర్, జనరల్ మేనేజర్ రవీంద్ర, నర్సింగ్ సూపరింటెండెంట్ సునీతి, ఎం.ఎస్ డబ్ల్యూ ప్రసాద్, స్విమ్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వి. బాబు సురేష్, పసల రామూర్తి మురళీ కృష్ణా, నాగ ప్రసూన, బెనర్జీ, శివయ్య, ఇతర నాయకులు, సిబ్బంది, సెక్యూరిటీ తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ మందుల షాపులను ఏర్పాటు చేయండి



**పాకాల, మే 28 ప్రభాతవార్త:** మండలానికి ఒక జనరక్ మెడికల్ షాపు ఏర్పాటు చేయాలని అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఈ సమయం లో పాకాల మండలం పరిధిలో పాకాల దామలచెరువులో జనరిక్ మెడికల్ షాపులను వెంటనే ఏర్పాటు చెయాలి అని ప్రజలు అంటున్నారు. పెరుగుతున్న మందుల ఖర్చుల నేపథ్యంలో జనరిక్ మందుల వినియోగాన్ని మండల స్థాయిలో ప్రోత్సహించడం అత్యంత అవసరం అనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ప్రత్యేకించి ఆర్థికంగా బలహీనంగా ఉన్న నిరు పేద కుటుంబాల ఆరోగ్య సంరక్షణకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. వాణిజ్య బ్రాండ్ మందుల ధరలు మార్కెట్ లో అధికంగా ఉండటం వల్ల పేద ప్రజలకు చికిత్స అందడం అధిక ఖర్చుతో కుడుకొని వారి కుటుంబానికి ఆర్థికంగా కేనుక పాటుకు దారి తీస్తోంది. ఈ పరిస్థితిపై జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ వెంటనే స్పందించి పాకాల మండలంలో జనరక్ మెడికల్ షాపులు ఏర్పాటుకు చెర్యలు చేపట్టాలి అని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



పాకాల, మే 28 ప్రభాతవార్త : మండలంలో గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నటసార్వభౌమ, నట కిరీటి, తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో బడుగు బలహీన దళిత వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయనకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాలాభిషేకం నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు.

## యుగపురుషుడు ఎన్టీరామారావు



**తిరుపతి(రవాణ),మే 28ప్రభాతవార్త :** ప్రతి యుగం లోనూ కారణజన్ములు పుడతారని,ఈ యుగానికి నందమూరి తారకరామారావు యుగపురుషుడని రాయల సీమరంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. ఆయన రాజకీయాల్లోనూ, సినీరంగంలోనూ తారా స్థాయికి ఎదిగి కోట్లమంది ప్రజలకు ఆరాధ్యదైవ మయ్యారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించు కుని స్థానిక టౌన్‌క్లబ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు మల్లారపురవిప్రసాద్, కెఎన్‌రాజ, విద్వాన్ కస్పా పద్మనాభం, రాజశేఖర్‌రెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, బ్రహ్మ నందరెడ్డి, లోకప్రభాకర్‌నాయుడు, నాగేశ్వరరావు పాల్గొని నివాళులర్పించారు

## ఆర్టీసి కార్యాలయంలో ఎన్టీఆర్‌కు నివాళులు

**తిరుపతి(రవాణ),మే 28ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ఆర్టీసి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి డిపిటిఓ వెంకట్రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజారవాణావ్యవస్థ అభివృద్ధికి ఆయన చక్కటి మార్గం చూపారన్నారు

## కార్వేటినగరంలో యన్‌టిఆర్ జయంతి వేడుకలు

**కార్వేటినగరం,మే 28 ప్రభాతవార్త:** కార్వేటినగరంలో గాండ్ల మిట్ట కూడలి వద్ద ఘనంగా అన్న ఎన్.టి.ఆర్.జయంతి వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో జనార్ధన రాజు,వాసుదేవ రెడ్డి,రవి యాదవ్,నటరాజ్,రవి కూమార్,రజేంద్ర రెడ్డి, కృష్ణయ్య, మురళి కృష్ణ,సందాని,సోమ శేఖర్,యకూబ్, సుబ్బారెడ్డి, పరంధామ, రుక్కుబాబు, దయానిధి, ఫయాజ్, నియాజ్, తాజు, కృష్ణమరాజు, ప్రసాద్, సిద్ధూ, బలరాం మరియు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## కార్వేటినగరంలో వృద్ధులకు అన్నదానం

**కార్వేటినగరం,మే 28 ప్రభాతవార్త:** రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాంధీ ఆశ్రమంలో వృద్ధులకు పుత్తూరుకు చెందిన ఏ.ఇందిరా 5వ వర్ధంతి సంధర్బంగా ఆమె భర్త వి.వెంకట్రామయ్య (జ్యుడిషియల్ డిపార్ట్మెంట్) అన్నదానం, పండ్లు, స్వీట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జయచంద్ర, బి.వి.రమణ, మునస్వామి, సూపర్వైజర్ ప్రకాష్,వృద్ధులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో పుష్పయాగం

**కార్వేటినగరం, మే 28 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానము ఆధ్వర్యంలో కార్వేటినగరంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో బుధువారం వైభవంగా పుష్పయాగ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.మధ్యాహ్నం వరకు పుష్పయాగ కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లకు పుష్పాలు అందించారు. రాత్రి స్వామి వార్లకు భక్తి కీర్తనలతో ఏకాంతసేవ జరిపారు.ఆలయాధికారి సురేష్‌బాబు, అర్చకులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ల జాబితా తయారీ, బీఎల్‌వో తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు

*తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త*



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా "మామిడి, జ్యూస్ ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకు యాజమాన్యం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

*తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త*



కపిలతీర్థం సమీపంలోని దివ్యారామం ఈకో పార్కులో వనమహోత్సవం కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామచంద్రారెడ్డితోపాటు పాల్గొన్న గేట్ విద్యా సంస్థల అధినేత, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు

*తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త*

## విజయపురంలో యోగాపై శిక్షణ

విజయపురం, మే 28 ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయంలో యోగాపై పంచాయతీ కార్యదర్శులకు బుధవారం శిక్షకులు కైలాసం యాదవ్ శిక్షణ నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి 9 వరకు యోగా గురించి శిక్షణ ఇచ్చారు. యోగా వలన కలిగే ప్రయోజనాలను ఎంపీడీవో రాజేంద్ర వివరించారు. ప్రతి ఒక్కరు నేర్చుకున్న అంశాలను పంచాయతీల్లో నేర్పాలని సూచించారు.

